క్లుప్తంగా

మిల్లులకు భూ భౌతిక జియో ట్యాగింగ్

డిండి : వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైస్ మిల్లులకు భూ భౌతిక జియో ట్యాగింగ్ సాంకేతికతతో అనుసంధానం చేస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పలు మిల్లుల ఫొటోలను తీసి ధాన్యం సేకరణ వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి కేటాయించిన మిల్లులకు సంబంధిత వాహనాలు చేరే వరకు హైదరాబాద్‌లో ఉన్న ప్రధానకార్యాలయం వరకు కూడా సమాచారం ఉంటుందన్నారు.

రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా రుషికేశ్వర్‌రాజు

మిర్యాలగూడ టౌన్ : భట్రాజుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యుడిగా పట్టణానికి చెందిన సరికొండ రుషికేశ్వర్‌రాజును నియమిస్తూ ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఆ సంఘం కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవరాజు విష్ణువర్ధన్‌రాజు, ప్రతికంఠం పూర్ణచందర్‌రాజులు ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం నియామకపత్రాన్ని అందజేసి రుషికేశ్వర్‌రాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సరికొండ నరసరాజు, అశోక్ రాజు, పిచ్చంరాజు, బహాటం వెంకటేశ్వర్ రాజు, శంకర్‌రాజు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రఘురాజు, భాస్కర్‌రాజు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

కొండమల్లేపల్లి : వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని కొండమల్లేపల్లి ఎస్ఐ ప్రేమ్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ -హైద్రాబాద్ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

వేములపల్లి : సేవా ముసుగులో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు రేగూరి రాము అన్నారు. సోమవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఆయన మాటాడారు. పాదయాత్రలో రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు రాము, గోపి పాల్గొన్నారు.

ఎస్‌ఫీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌కు వీడ్కోలు


వీడ్కోలు పలుకుతున్న సిబ్బంది

నాగార్జునసాగర్ : సాగర్‌డ్యాం ప్రత్యేక భద్రత దళం(ఎస్‌పీఎఫ్)అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్ హైదరాబాద్‌లోని హైకోర్టుకు బదిలీ అయ్యారు. అలాగే హైకోర్టు ఎస్‌ఫీఎఫ్ యూనిట్‌లో పనిచేసిన బ్రహ్మచారి ప్రమోషన్‌పై డిప్యూటీ కమాండెంట్‌గా నాగార్జునసాగర్‌కు వచ్చారు. ఎస్‌పీఎఫ్ కార్యాలయంలో సోమవారం బదిలీపై వెళ్లే అధికారికి ఆర్ఐ భాస్కర్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. బ్రహ్మచారికి స్వాగతం పలుకుతూ చంద్రశేఖర్‌కు వీడ్కోలు చెపుతూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రారంభించి మాట్లాడారు. 30 ఏళ్లుగా సత్యసాయి ట్రస్ట్ వారు బస్టాండ్‌లో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు 8వేల లీటర్లు ప్రయాణీలకు కోసం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్, అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణి, ఎంఎఫ్ యాదగిరి, సత్యసాయి ట్రస్ట్ కన్వీనర్ చిల్లంచర్ల ఆదినారాయణ, సంస్థ సభ్యులు శ్రీధర్‌గుప్తా, రేవతి, పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటితొట్లు

- తాగునీటికి అల్లాడుతున్న జీవాలు
- నిర్వహణ మరిచిన పంచాయతీలు
- వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్న ప్రజలు


నిరుపయోగంగా ఉన్న నీటితొట్టి


శిథిలమైన నీటితొట్టి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మూగజీవాల దాహార్తిని తీర్చడం కోసం గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటితొట్లు నిరుపయోగంగా పడి ఉన్నాయి. దీంతో నీటి తొట్లు శిథిలావస్థల్లో చేరుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయకముందు తిరుమలగిరి మండలంలో 15 పంచాయతీలు ఉన్నాయి. ఆ 15 గ్రామపంచాయితీల్లో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం ఒకోక్క నీటి తొట్టికి రూ. 12వేల వరకు ఖర్చు చేసి నిర్మించారు. ఆయా గ్రామాల్లో పశువులు నీరు తాగేందుకు అనువుగా ఉన్న చోట నీటి నిర్మాణం చేపట్టారు. పశువుల సంఖ్య ఎక్కువ ఉన్న చోట ఒక్కో గ్రామానికి మూడు నాలుగు తొట్ల నిర్మాణాలు చేపట్టారు. ఆయా గ్రామాలకు సరఫరా చేసే తాగునీటి పైపులైన్ల ద్వారా నీటితొట్లను నింపి పశువులకు తాగునీటిని అందించాలి. కానీ ఏర్పాటు చేసిన సంవత్సరం పాటు నీటి తొట్ల నిర్వహణ భాగానే సాగిన ఆ తరువాత వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో అవి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు నాణ్యత లేక పోవడంతో కొన్ని గ్రామాల్లో శిథిలావస్థకు చేరి కూలిపోయ్యాయి.

పట్టించుకోని పంచాయతీలు

నీటితొట్ల నిర్వహణ పట్టించుకోవాల్సిన గ్రామపంచాయితీ పాలకవర్గం తమకేమిపట్టనట్లు వ్యవహరిస్తుండటంతో నిరుపయోగంగా మారగా, మరికొన్న గ్రామాల్లో నీటితొట్లు శిథిలావస్థలకు చేరుకున్నాయి. కొన్ని చోట్ల మాత్రం నీటితొట్ల నిర్వహణ భాగానే ఉన్నా వాటిని శుభ్రం చేయకపోవడంతో నాచు, క్రిములు చేరి పశువులు నీళ్లు తాగేందుకు వీల్లేకుండా తయారయ్యాయి.

అనారోగ్యం పాలవుతున్న పశువులు

తాగునీటి వసతి లేకపోవడంతో పశువులు ఎక్కడపడితే అక్కడే మురుగు గుంట్లో నీరుతాగి రోగాల భారిన పడుతున్నాయి. కొన్నిసార్లు వ్యవసాయ పొలాల్లో క్రిమిసంహారక మందులు కలిసిన నీరు సమీపంలోని మురుగుగుంటల్లోకి చేరడంతో ఆ నీటిని తాగి పశువుల అనారోగ్యానికి గురై మత్యువాత పడ్డ సంఘటనలు కూడా లేకపోలేదు. అధికారులు స్పందించి నీటితొట్ల నిర్వహణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

జీవాలసంఖ్య ఎక్కువే..

నియోజకవర్గంలో పశువువైద్యశాఖ అధికారుల లెక్కల ప్రకారం... సుమారుగా ఆవులు, గేదెలు సుమారు 16వేలు, మేకలు, గొర్రెలు72వేలు ఉండనున్నట్లు వారు పేర్కొంటున్నారు. రోజు రోజుకు భూగర్భజలాలు అడుగంటిపోతున్న తరుణంలో జీవాలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లోని నీటితొట్లను పూర్తిస్థాయిలో రెండు రోజులకు ఒకసారి నింపినట్లయితే జీవాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటితొట్లు నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో పశువులకు తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. చెలకల్లో ఉన్న మురుగునీటిని తాగడం వల్ల పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి. అధికారులు స్పందించి నీటితొట్లను వినియోగంలోకి తీసుకువచ్చి పశువుల దాహాన్ని తీర్చాలి.

– అంగోతు రాంకోటి నాయక్, పాడిరైతు, లక్ష్మీపురంతండా

పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం కొండంత భరోసా కల్పిస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి, చందంపేట మండలాలకు చెందిన 22మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు ఆయన గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డల వివాహానికి రూ.లక్ష అందిస్తుందని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధవరం దేవేందర్ రావు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రాజినేని వెంకటేశ్వర్‌రావు, దొండేటి మల్లారెడ్డి, నాగార్జున్ రెడ్డి, గోసుల అనంతగిరి, మోహనకృష్ణ, శంకర్, నెహ్రూనాయక్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు నివాళి


మిర్యాలగూడ అర్బన్ : దొడ్డి కొమురయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 95వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం కర్నాటి వెంకటేశ్వర్లు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళమ్మ, లోక్య, నర్సింహ, అ క్కిరెడ్డి, నరసింహచారి, జగదీశ్, చంద్రయ్య పాల్గొన్నారు.

పెద్దవూర : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీశాలి, త్యాగశీలి దొడ్డి కొమురయ్య 86వ జయంతిని మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు, నియోజకవర్గ అధ్యక్షుడు మధుయాదవ్, నాయకులు శంకర్, మేకల శివ, గణేష్, అనిల్, సైదులు, భూతం అర్జున్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : దొడ్డి కొమరయ్య 97వ జయంతిని బీసీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని నేతాజీ హైస్కూల్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, హెచ్ఎం భీమ్లానాయక్, బిసి సంఘం నాయకులు చేగొండి మురళియాదవ్, సుమన్, నాయుడు, జ్వాలా వెంకటేశ్వర్లు, సూరి, అలివేలు, సునీత పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలి


ఆస్తిపన్ను బకాయి చెల్లించిన వారికి రశీదు ఇస్తున్న కమిషనర్

దేవరకొండ : దేవరకొండ పట్టణ ప్రజలు సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో సిబ్బందితో కలిసి ఆస్తి పన్ను వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువులోగా పన్నులు చెల్లించని మొండి బకాయి దారులకు ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.అయినప్పటికీ బకాయిలు చెల్లించని యజమానులపై ఆర్ఆర్ యాక్టు కింద చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. 12వ వార్డులో ఆస్తిపన్ను బకాయి ఉన్న మూడు ఇళ్లకు సంబంధించి ఇంటి నల్లా కనెక్షన్లు తొలగించినట్లు కమిషనర్ తెలిపారు. సోమవారం ఒక్క రోజే దాదాపు రూ.6లక్షల ఆస్తిపన్ను బకాయిలు వసూలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది నరేష్, ఉన్నారు.

హాలియా : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఇంటి, నల్లా పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 30వ తేదీలోగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి 5శాతం రాయితీ కల్పించినట్లు తెలిపారు. సకాలంలో తమ ఇంటి, నల్లా పన్నులు చెల్లించి ప్రభుత్వ కల్పించిన 5శాతం రాయితీని పొందాలన్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి

దేవరకొండ : వికారాబాద్ జిల్లా తాండూరులో పదో తరగతి తెలుగు పరీక్షాపత్రం పరీక్ష ప్రారంభమైన గంట వ్యవధిలోనే బయటికి రావడంపై సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో అరుణ్, శివ, హరి, రాము, హేమంత్, గణేష్ పాల్గొన్నారు.

హాలియా : టీఎస్‌పీఎస్‌సీ పరీక్ష ప్రశ్నపత్రాన్ని లీక్ చేసిన ఘటన మరువక ముందే వికారాబాద్ జిల్లాలో పదో తరగతి తెలుగు పరీక్ష పేపర్ పరీక్ష ప్రారంభం అయిన గంటలోనే వాట్సాప్‌లో బయటకు వచ్చిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆవెంట స్థానిక నాయకులు ఉన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం


సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

పెద్దవూర : వరుసగా రెండోసారి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చిట్టిప్రోలు యాదగిరిని సోమవారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘం మండల అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్, చిన్ని బ్రహ్మారావు, మిట్టపల్లి శ్రీనివాస్, పోలా సైదులు, కిరణ్‌కుమార్, శంకర్, లకుమారపు గిరి, ప్రవీణ్, వెంకన్న పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం


హాలియా : సామూహిక సీమంతం చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు

మిర్యాలగూడ టౌన్ : చిరుదాన్యాలతో సంపూర్ణ ఆర్యోగం పొందవచ్చని స్థానిక కౌన్సిలర్ పత్తిపాటి సంజాతనవాబు, ఐసీడీఎస్ సుపర్‌వైజర్ మాధవి అన్నారు. సోమవారం పట్టణంలోని 19వ వార్డు ముత్తిరెడ్డికుంటలో గల కమ్యూనిటీహాల్‌లో పోషకాహార చిరు ధాన్యాలతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంతో పాటు కిశోర బాలికలకు రక్తీనత టెస్టులను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్‌నగర్ పీహెచ్‌సీ డాక్టర్ లక్ష్మిప్రసన్న, ఎఎన్ఎం పార్వతమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ రజిత, హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి, అలగడప పీహెచ్‌సీ డాక్టర్ యోయుదె, పంచాయతీ కార్యదర్శి శ్రీను, సూపర్‌వైజర్లు రాధిక, మాధవి, పద్మ, రేవతి, సుశీల, జ్యోతి, పాల్గొన్నారు.

హాలియా : గర్భిణులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించడమే కాకుండా పౌష్టిహాకారం తీసుకోవాలని సీడీపీఓ గంధం పద్మావతి, సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కొత్తపల్లి అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడలో భాగంగా ఏర్పాటు చేసిన సామూహిక సీమంతం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం రూనీ్స, ఉప సర్పంచ్ రామాంజిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నరసింహారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ టీచర్స్ సూర్యకాంతం, జ్యోతి, ఏఎస్ఎం పార్వతి, ఆశ రాజకుమారి, హాలియా సెక్టార్ అంగన్‌వాడీ టీచర్స్, గర్భవతులు, కిశోర బాలికలు, తల్లులు తదితరులు ఉన్నారు.

నాగార్జునసాగర్ : చిరు, తృణధాన్యాల్లో పిల్లల ఎదుగుదలకు, పెద్దల ఆరోగ్యానికి ఎంతో మంచిదని అందుకే ఈ ఏడాదిని మిల్లెట్స్ సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్ ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల సీడీపీఓ గంధం పద్మావతి అధ్యక్షతన ని గంధం పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ శేషు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయులు రవికుమార్, శంకరయ్య, సుధా, శారద, ఉమాదేవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గర్భిణులు, బాలింతలు ఎక్కువగా సిరిధాన్యాలను తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషన్ పక్షం కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని రంగుండ్ల తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లీలాకోట్యా నాయక్, ఎంపీటీసీ అంగోతు అమ్లీ, సూపర్‌వైజర్ నాగమణి, ఏఎన్ఎం శాంతి, అంగన్ వాడి టీచర్లు లక్ష్మీ, జయశ్రీ, మంగమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ‘పది’ పరీక్షలు ప్రారంభం


పెద్దవూర : పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు


నిడమనూరు : పరీక్ష కేంద్రం కిటికి వద్దకు వచ్చిన బయటి వ్యక్తులు

మిర్యాలగూడ : పట్టణంలో ఏర్పాటుచేసిన 12 పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమైనట్లు ఎంఈఓ బాలాజీనాయక్ తెలిపారు. 12 పరీక్షా కేంద్రాల్లో 2,483 విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 2,475 మంది హాజరుకాగా 8మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అరుంధతి, ఎంఈఓ బాలాజీనాయక్‌లు తనిఖీ చేశారు.

వేములపల్లి : మండలంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాధికారి బాలాజీనాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సెంటర్‌లో 231 మంది విద్యార్థుకు గాను 230 మంది హాజరుకాగా, రావులపెంట పాఠశాలలో 115 మందికి 115 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

మాడుగులపల్లి : పదో తరగతి పరీక్షలు తొలిరోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మాడుగులపల్లి, ఆగామోత్కూర్, ఇందుగుల, కన్నెకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతోపాటు పలు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 155 మంది పరీక్షకు హాజరయ్యారు. వందశాతం హాజరు నమోదైనట్లు ఎంఈఓ బాలాజీనాయక్ తెలిపారు.

అడవిదేవులపల్లి : పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 113మంది విద్యార్థులకు 113మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ ఎం. బాలాజీనాయక్ తెలిపారు. అదే విధంగా పరీక్షా కేంద్రాన్ని మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఘు పరిశీలించారు.

ఒక్క విద్యార్థి గైర్హాజరు

పెద్దవూర : పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పదో తరగతి తెలుగు పరీక్షకు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కేంద్రంలో ఒక్క విద్యార్థి గైర్హాజరైనట్లు ఎంఈఓ బాలునాయక్ తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 390 మంది విద్యార్థులకు గాను 389 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.

హాలియా : హాలియా పట్టణంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో 751 మంది విద్యార్థులకు గాను 750మంది విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఎంపీడీఓ లక్ష్మి, ఎంఈఓ బాలునాయక్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సందర్శించి పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

దేవరకొండ : మండల పరిధిలో విద్యాశాఖ అధికారులు మొత్తం 7పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.1,291 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 1,291మంది పరీక్షకు హాజరు కాగా బ్రిలియంట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 21మంది ప్రైవేట్ విద్యార్థులకు గాను 17మంది విద్యార్థులు పేరీక్షకు హాజరైనట్లు దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ తెలిపారు. మొదటి రోజు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగాను చేరుకున్నారు. ఆయా పరీక్ష కేంద్రాలను దేవరకొండ తహసీల్దార్, ఎంఈఓలతో పాటు జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీ చేశారు.

డిండి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన పదో తరగతి తెలుగు పరీక్షకు 401మంది విద్యార్థులకు గాను 400మంది హాజరై ఒకరు గైర్హాజరైనట్లు ఎంఈఓ సామ్మనాయక్ తెలిపారు.

కొండమల్లేపల్లి : పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాల్లో 819 మంది విద్యార్థులకు గాను 815మంది విద్యార్థులు హాజరు కాగా నలుగురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్‌లు తెలిపారు. పరీక్షల నేపథ్యంలో అధికారులు అన్ని చర్యలు చేపట్టారు.

పరీక్ష కేంద్రం గోడ దూకి..

నిడమనూరు : మండలంలోని పరీక్ష కేంద్రాల వద్ద బయటి నుంచి కాపీలను విద్యార్థులకు అందజేసేందుకు గోడ దూకి పరీక్ష కేంద్రంలోని వెళ్లిన ఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. నిడమనూరు జెడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రాలు పక్క పక్కనే ఉన్నాయి. సోమవారం కొంతమంది యువకులు తమ సంబంధీకుల కోసం పరీక్ష కేంద్రాల గోడ దూకి కిటికీల దగ్గరకు వెళ్లి చీటీలను అందించి వచ్చారు. మరికొంత మంది పరీక్ష కేంద్రాల గేటు వద్ద గుంపులుగా చేరి హడావుడి చేశారు. ఈ విషయంపై మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంజిత డీఈఓకు, ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్న సరైన బందోబస్తు లేదని చెప్పొచ్చు. ఇదిలా ఉంటే మండలంలో మూడు సెంటర్‌లలో 470మందిహాజరుకావాల్సి ఉండగా ఇద్దరు గైర్హాజరయ్యారు.

పెద్దఅడిశర్లపల్లి : పదో తరగతి పరీక్షలు మండలంలో తొలి రోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 357 మంది విద్యార్థలకు వందశాతం ఉత్తీర్ణత హాజరు కాగా జెడ్పీ ఉన్నత పాఠశాలలో 190మంది విద్యార్థులకు 190 మంది, మోడల్ స్కూల్ 167 మంది విద్యార్థులకు 166 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ తరి రాము తెలిపారు.

రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే : డీసీసీ అధ్యక్షుడు


జోడో యాత్రలో పాల్గొన్న శంకర్‌నాయక్

మిర్యాలగూడ : రాష్ట్రంలో, దేశంలో త్వరలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ‘హాథ్ సే హాథ్ జోడో’ యాత్ర సోమవారం దామరచర్ల మండలంలోని బెట్టెతండా, గాంగ్యతండా, బొల్లిగుట్టతండా, వాచ్యాతండా, బొత్తలపాలెం గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులకు రూ.15వేల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి, బసవయ్యగౌడ్, మంగ్తా, లక్కిసింగ్, రాంబాబు, గోపాల్, దాసు, సిపాయి, రామయ్య, వసంత్, నాగరాజు, శివనాయక్, ఆనంద్, శ్రీను, కోటేశ్వర్‌రావవు, మధుగౌడ్, పాల్గొన్నారు.

ఎన్నెస్పీ ఉద్యోగులకు క్వార్టర్లు విక్రయించాలని వినతి


సీఈతో మాట్లాడుతున్న ఎన్నెస్పీ ఉద్యోగులు

నాగార్జునసాగర్ : బయటి వ్యక్తులకు ఇళ్లను విక్రయించినట్లుగానే సాగర్‌డ్యాం సర్కిల్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఇళ్ల విక్రయించాలని సోమవారం నాగార్జునసాగర్‌కు వచ్చిన చీఫ్‌ఇంజనీర్ అజయ్‌కుమార్‌ను కలిసి సంబంధిత ఉద్యోగులు విన్నవించారు. చాలాకాలంగా ఇళ్లలో నివాసముంటూ తామే మరమ్మతులు చేయించుకుంటూ ఉన్నామని తెలిపారు. ఎప్పటి ఉంచో తమ హెచ్ఆర్ఏను కూడా డిపార్టుమెంట్‌కే ఇస్తున్నామని తెలిపారు. తమకు కూడా 58, 59జీఓ ప్రకారం ఇళ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీఈ ప్రభుత్వానికి రాయాలంటూ మల్లికార్జున్‌రావును ఆదేశించారు. సీఈని కలిసిన వారిలో టీఎన్‌జీఓ అధ్యక్షుడు రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

అన్ని రంగాల్లోనూ రాణించాలి

దేవరకొండ : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని ప్రభుత్వ మహిళా గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామల అన్నారు. సోమవారం ఆ కళాశాలలో స్టూడెంట్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల విద్యార్థినులకు ఆయా బ్యాంకులు విధి విధానాలతో పాటు పొదుపు–మదింపు వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు గాను స్టూడెంట్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అన్ని అంశాలపై అవగాహన ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు బ్యాంకుల్లో ఖాతాదారులు జరిపే లావాదేవీలు, అకౌంట్ల నిర్వహణ, బ్యాంకు అధికారుల విధులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు


మాట్లాడుతున్న ఎంపీపీ అనుముల పాండమ్మ

త్రిపురారం : వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని సక్రమంగా అందించాలని, నిర్లక్ష్యం చేస్తే జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనుముల పాండమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలను పెంచి నాటేందుకు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనతరం వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ కొందరు అధికారులు నివేదికలు చదివి వినిపించి మమా అనిపించారన్నారు. అలాగే అధికారులందరూ హాజరయితేనే సమస్యల పరిష్కారం దొరుకుతుందన్నారు. పలు గ్రామాల్లో మహిళా సర్పంచ్‌లకు బదులుగా కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, వైస్ ఎంపీపీ మట్టయ్య, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ సైదులు, ఎంపీఓ బిక్షం రాజ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.